జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 11 | జనవరి | 2025 | పేజీలు : 8

# అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో నెం.1 గా జమ్మికుంట మున్సిపాలిటీ

- మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయ్యాజ్

**జమ్మికుంట, జనవరి 10,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో



రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. నల్ల బిల్లు వసూలు లో స్టేట్ లో మూడో స్థానం.. - 2లో..

# ఆర్ఓబి వద్ద తారు రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో,జనవరి 10, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ తీగల గుట్టపల్లి ఆర్ఓబి వద్ద తారు రోడ్డు పనులను శుక్రవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఆర్ ఓ బి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులతో ఆ ప్రాంతం మీదుగా ప్రయాణించే వారి కష్టాలను స్థానిక కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టి కి తీసుకువెళ్లారు.

..వివరాలు2లో..

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..
# జర ఇల్లు భద్రం



**కరీంనగర్ క్రైం,జనవరి 10,ప్రజాజ్యోతి,**

తెలుగు ప్రజల అతి పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి అంతేకాకుండా చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకుంటారు. సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఎక్కువగా బంధువుల ఇళ్లు,స్వగ్రామాలకు విహారయాత్రలకు వెళ్తుంటారు. ఈ కారణంగా నగరాల్లో సగానికిపైగా ఇళ్లకు తాళాలు వేసి ఉంటాయి. ప్రజలు సొంతూళ్ల బాట పట్టడంతో నగరాల్లోని పలు ఏరియాలు జనాలు లేక నిర్మానుష్యంగా కనిపిస్తుంటాయి. ఇదే అదునుగా...

..వివరాలు 2లో..

- మీ డబ్బు, బంగారం జాగ్రత్త అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- ఇంటికి సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కారం

# ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న విప్ లక్ష్మణ్ కుమార్, మార్,ఎంపీ వంశి,రామగుండం ఎమ్మెల్యే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ సత్య ప్రసాద్

**ధర్మపురి (జనవరి 10) ప్రజా జ్యోతి :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎంపీ వంశి,రామగుండం ఎమ్మెల్యే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ల తో కలసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఉదయం 5 గంటలకు ఆలయ అర్చకులు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ



వాయిద్యాల నడుమ స్వామి వారి వైకుంఠ ద్వారాలు తెరిచి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు,ధర్మపురి నియోజకవర్గ ప్రజానీకం పైన తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే విధంగా ఆ భగవంతుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రామగుండాన్ని స్టడీ హబ్ గా తీర్చిదిద్దుతాం

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని , జనవరి 10 (ప్రజాజ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని స్టడీ హబ్ గా మారుస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శుక్రవారం రామగుండంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఆట పాట,గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండున్నర కోట్ల వ్యయంతో స్కూలు అందమైన భవనంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సంఖ్య పెంచాలని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులక విజ్ఞప్తి చేశారు. ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం గొప్ప స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే అన్ని రకాల విద్యా అవకాశాలను కల్పించామన్నారు. మెడికల్ కాలేజీ తో పాటు నర్సింగ్,తదితర అదనపు కోర్సులను కూడా తీసుకువసు న్నామన్నారు. పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న చెడును ప్రారదోలి మంచిని ఆస్వాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అజ్మీరా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జర ఇల్లు భద్రం

**కరీంనగర్ క్రైం,జనవరి 10,ప్రజాజ్యోతి,**
తెలుగు ప్రజల అతి పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి అంతేకాకుండా చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకుంటారు. సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఎక్కువగా బంధువుల ఇళ్లు,స్వగ్రామాలకు విహారయాత్రలకు వెళ్తుంటారు. ఈ కారణంగా నగరాల్లో సగానికిపైగా ఇళ్లకు తాళాలు వేసి ఉంటాయి. ప్రజలు సొంతూళ్ల బాట పట్టడంతో నగరాల్లోని పలు ఏరియాలు జనాలు లేక నిర్మానుష్యంగా కనిపిస్తుంటాయి. ఇదే అదునుగా వీళ్ల ఇళ్లనే టార్గెట్ చేసుకుని దొంగలు రెచ్చిపోతుంటారు. అందినకాడికి దండుకుని పరారవుతుంటారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు,





**తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్**

అంతర్రాష్ట్ర దొంగలు,ఇతర జిల్లాలకు చెందిన చోరులు కూలీ పనులు,వివిధ వస్తువులు అమ్ముతూ జీవనం సాగించటానికి జిల్లాకు వచ్చి అనువైన ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు. ఎక్కువగా నగర శివారు ప్రాంతాలు, కాలనీల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఉదయం సమయంలో రెక్కీ నిర్వహించి,రాత్రి దోపిడీలకు పాల్పడుతుంటారు,

**విలువైన వస్తువులు ఇంట్లొ పెట్టి వెళ్లొద్దు**
**బిళ్ళ కొటేశ్వర్,సిఐ వన్ టౌన్,**

తాళం వేసిన మీ ఇంటిని దొంగల నుంచి కాపాడుకోవడానికి జాగ్రత్తలు పాటించాలి,బంగారం,నగదు వంటి విలువైన వస్తువులు ఇంట్లొ పెట్టి వెళ్లొద్దు,తాళం వేసిన సంగతి తెలియకుండా కర్టెన్ వేసి ఉంచాలి, పక్కింటివారికి సమాచారం ఇవ్వాలని,బీరువా తాళాలు ఇళ్లలో పెట్టకుండా తమతోపాటే తీసుకెళ్లాలి,గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి,టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి,ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టంతోపాటు అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి వాటి పనితీరును పరిశీలించుకోవాలి,సీసీ కెమెరాలు అమర్చుకొని డి. వి. ఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది.

**చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు**
**జి. జాన్ రెడ్డి,సీఐ త్రీటౌన్,**

సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాము,ప్రజలను అప్రమత్తం చేస్తున్నాము. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నాము,సర్కిల్ పరిధిలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టాము,ప్రజలు సోషల్ మీడియాలో మీరు ఊరెళ్లే విషయం పోస్టు చేయడం మంచిది కాదు. మీరు ఇంట్లో లేరు అన్న విషయం దొంగలు గమనించి దొంగతనానికి పాల్పడే అవకాశం ఉంటుంది,దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తాము,విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దు,వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేసుకోవాలి,దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాము.

## విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి - ఖనిలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు**

**గోదావరిఖని , జనవరి 9(ప్రజాజ్యోతి) :**
పిల్లలు చదువుతో పాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యతనివ్వాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ స్టేడియంలో శుక్రవారం ఆపిల్ కిడ్స్ స్కూల్ ఆన్యువల్ స్పోర్ట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా విద్యాధికారి మాధవి,సింగరేణి ఆర్జీ-1ఎస్ఓ2 జీఎం గోపాల్ సింగ్ హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడాజ్యోతిని అతిథులు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవాటు చేయడం మరింత ముఖ్యమని,ఆటల ద్వారా శారీరకంగా ఎదిగి ఆరోగ్యంగా ఉండడమే కాక మానసిక వికాసం కలుగుతుందని,చదువులో రాణిస్తూ,అన్ని ఈవెంట్స్ లో నైపుణ్యం చూపిస్తారన్నారు. గెలుపు ఓటములతో




సంబంధం లేకుండా ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల్లో ఆటల్లో పాల్గొనాలని సూచించారు.

## బస్తి దావఖానకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల్ టౌన్,డిసెంబర్ 10,ప్రజా జ్యోతి :** జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో 13 లక్షల నిధులతో బస్తీదావఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేసి,వార్డు లో 3 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం డిఎంహెచ్వో ప్రమోద్ కమిషనర్ చిరంజీవి ఈ ఈ లక్ష్మణ్ రావు స్థానిక కౌన్సిలర్ భారతి రాజయ్య మాజీ ఎంపీటీసీ తురుక రాజిరెడ్డి కౌన్సిలర్లు వార్డునాయకులు మున్సిపల్ అధికారులు ఆశా వర్కర్లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితం కొరకు రుద్రూర్ నుండి ధర్మపురి కి పాదయాత్ర



**జగిత్యాల జనవరి 10 ప్రజా జ్యోతి:** 6బచ్చు రాముబచ్చు రమాదేవి బోధన్ కు చెందిన వ్యాపార వేత్త బచ్చు రాము మరియు అయన సతీమణి రమాదేవి సమాజ హితం కోసం వారి బృందం తో కలిసి రుద్రూర్ నుండి ధర్మపురి కాలినడకన వచ్చారు. ను ఇలా రావడం ఇది రెండో సారి వారిని జగిత్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటగిరి మురళిసన్మానించారు, వీరి వెంట
బచ్చు రవ వాముబచ్చు ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఓబి వద్ద తారు రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రి బండి సంజయ్ రూపాయలు 36 లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. శుక్రవారం రోజున కార్పొరేటర్ శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి మంత్రి బండి సంజయ్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఆర్ఓబి వద్ద ప్రయాణికుల కష్టాలను తీర్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు డివిజన్ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

## అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో నెం.1 గా జమ్మికుంట మున్సిపాలిటీ

(మొదటి పేజీ తరువాయి)

భువన్ లో వంద శాతం పూర్తి చేసుకొని నాలుగో స్థానములో నిలిచామని తెలిపారు.. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని అధికారులకు సూచించారు . పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న -పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ,ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్



**ధర్మపురి (జనవరి 10)ప్రజా జ్యోతి :**ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ,ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ లతో కలిసి ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినం భక్తుల కోసం ఎంతో ప్రత్యేకమైనది. ఈ పవిత్ర రోజున లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమైనది. ప్రజల సంక్షేమం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించాను అని తెలిపారు. ఆలయ పరిసరాలను పర్యటించిన ఎంపీ గారు, ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని పొందారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,డిసెంబర్ 10,ప్రజా జ్యోతి :** జగిత్యాల పట్టణ 36వ వార్డు టియుఎఫ్ఐడిసి నిధులు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజీ స్లాబ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం కమిషనర్ చిరంజీవి ఏఈ అనిల్ కౌన్సిలర్ లు వార్డునాయకులు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో రోల్ మాడల్ గా ఉంటా

**– ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చి దిద్దుతా**

**– గోపాల్ రావు పేట్ ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**





**కరీంనగర్ బ్యూరో,జనవరి 10, (ప్రజాజ్యోతి) :** రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రామడుగు మండలం గోపాల్ రావు పేట్ లో పట్టబదులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. ఆత్మీయ సమ్మేళనం కు విచ్చేసిన నరేందర్ రెడ్డికి 500 మంది స్థానిక యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ షానగర్ నుండి పెగడపల్లి, బూరుగుపల్లి మీదుగా గోపాల్ రావు పేటకు చేరకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఉపాధి లేక ఇతర దేశాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న నేను రాజకీయాల్లోకి వచ్చియువత కు రోల్ మాడల్ గా ఉంటానని వెల్లడించారు. నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని బలోపేతం చేస్తానని అన్నారు.. లైబ్రరీలన్నింటిని సెంట్రల్ లైబ్రరీ మార్చుతూ. 24/7 వైఫై సౌకర్యం నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని వెల్లడించారు. నిరుద్యోగ యువతను మోసం చేసేందుకు పారాచూట్ లీడర్లు వస్తున్నారని వారి పట్ల అప్రవృత్తంగా ఉండాలని అన్నారు. ఉత్తర తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం ను నిర్మిస్తానని పేర్కొన్నారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. పార్ట్ టైం, గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గోపాల్ రావు పేట పరిధిలోని తన మిత్రులు శ్రేయోభిలాషులు తాము ఓటు వేయడంతో పాటు ఒక్కొక్కరు మరో 10 ఓట్లు వేయించి తన గెలుపులో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీరాములపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు



జమ్మికుంట, జనవరి 10,ప్రజాజ్యోతి : ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూక సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల చేత ముందస్తు ముగ్గుల పోటీ నిర్వహించగా పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26వ తేదీన బహుమతులను అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నేటి నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి సెలవులను విద్యార్థులు ప్రశాంతంగా జరుపుకోవాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా వారిని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ జలజ టి నందన నికిత స్వాతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటల రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి

**– భూమిలేని కూలీలకు 12,000 చెల్లించాలి, రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలి**

**– ప్రధాన మంత్రి పంటల భీమా పథకం అమలు చేయాలి**

**– మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు బొనస్ ఇవ్వాలి**

**–బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి, జనవరి 10 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి రైతులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం రైతులను దగా చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. రైతులకు పెండింగ్ లో ఉన్న మూడు పంటల రైతు భరోసా ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలు చొప్పున తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏటా 12000 రూపాయలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఈ సంక్రాంతికి ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. సమగ్ర పంటల బీమా పథకం తక్షణమే అమలు చేయాలని కోరారు. శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చా చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 64 లక్షల మంది స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని 60 శాతం మంది రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, పట్టణ మండల రూరల్ యువమోర్చా అధ్యక్షులు చల్లా అనూప్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ముందస్తుగా స్వామి వివేకానంద జయంతోత్సవం



**చొప్పదండి ,జనవరి 10 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ముందస్తుగా స్వామి వివేకానంద జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులందరికీ స్వామి వివేకానందుని గురించి వివరించారు. అతను గొప్ప ఆధ్యాత్మిక నాయకుడని, పదునైన జ్ఞాపక శక్తి కలవాడని భయమంటే తెలియని గంభీరమైన వ్యక్తియని తెలిపారు. అతను దేశభక్తికి నిలువెత్తురూపమని కుల, మత, లింగ భేదాలు లేకుండా అందరికీ ఆదర్శమని గొప్ప తాత్వికుడని పేర్కొన్నారు. అద్వైత వేదాంతం సామాజికంగా రాజకీయంగా ఉపయోగపడ్డా యని, చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించారని వివరించారు. అతని సూక్తులు ఇప్పటికీ సమాజానికి ఆదర్శంగా ఉంటాయని చెప్పారు. కాగా పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కూడా నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలి

**– 100% ఇంటి పన్నుల వసూలుకు కృషి చేయాలి**

**– జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**





**సుల్తానాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి) :** ఇంటి పన్ను 100% జనవరి 10 లోపు వసూలు చేసి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడ్ మండలాలకి సంబందించిన ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఖాతా బ్యాలెన్స్ బదిలీ, గ్రామ వాటర్ స్టాండింగ్ కమిటీ ఖాతా బ్యాలెన్స్ ఎఫ్ టి ఓ వైజ్‌కి క్లియర్, 9:00 గంటల సమయానికి డి ఎస్ ఆర్ పూర్తి చేయాలని ఇంటి పన్ను వసూలు 100% జనవరి 20 లోపు, పూర్తి చేసి ఛార్జీల తనిఖీలు, నిర్వహించాలని సూచించారు. ప్రతి శనివారపు ప్లాస్టిక్ సేకరణ , కంపోస్ట్ తయారీ, రోజు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, నిత్యం పారిశుధ్య పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వేణుగోపాల్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎం పి ఓ సమ్మిరెడ్డి, షరీఫ్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

## నారాయణపూర్ రోడ్డు వద్ద లారీ బీభత్సం

**–మహిళా మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

**– ప్రమాదాలకు అడ్డగా మారుతున్న నారాయణపూర్ ఎక్స్ రోడ్**





**సుల్తానాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి):** శుక్రవారం మండలంలోని నారాయణపూర్ చౌరస్తా వద్ద పెద్దపల్లి వైపు వెళ్తున్న యూరియా బస్తాల లోడ్ లారీ, టీవీఎస్ వాహనం పై వెళ్తున్న వారిని తప్పించబోయి, చౌరస్తా వద్ద ఎడమవైపు నిలుచున్న వారిపై లారీ దూసుకు వెళ్ళగా, మండలంలోని చిన్నకల్వల గ్రామానికి చెందిన కలువల ఈశ్వరమ్మ (50) అనే మహిళ మృతి చెందగా, నారాయణపూర్ గ్రామానికి చెందిన వేల్పుల సూరమ్మకు గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే ఏసిపి జి కృష్ణ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని జెసిపి సహాయంతో మహిళ మృతదేహాన్ని తీసి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు ప్రమాద స్థలాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు పరిశీలించారు

**ప్రమాదాలకు అడ్డగా మారిన నారాయణపూర్ ఎక్స్ రోడ్**

గత కొన్ని సంవత్సరాలుగా నారాయణపూర్ ఎక్స్ రోడ్డుకు అతి సమీపంలో మద్యం షాప్ ఉండగా. మద్యం షాప్ ముందు పార్కింగ్ ఎక్కువగా లేకపోవడంతో సదరు వాహనదారులు రోడ్డుపైన వాహనం పెట్టి. మద్యం దుకాణాల్లోకి వెళ్తున్నారు. కరీంనగర్ నుండి మహారాష్ట్రకు ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల సదరు వ్యక్తులు మద్యం సేవించి వాహనదారులు తిరిగి రాంగ్ రూట్లో రావడంతో ప్రమాదాలకు ఆ ప్రాంతం అడ్డాగా మారిపోతుంది ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు

## ముక్కోటి ఏకాదశి కి అన్నప్రసాద వితరణ



**జమ్మికుంట, జనవరి10, ప్రజాజ్యోతి :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, పట్టణ సిఐ వరగంటి రవి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి రోజు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారిని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శాలువాతో సత్కరించారు.

# వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించిన కోట రజిని, సతీష్ దంపతులు







**కరీంనగర్ బ్యూరో, జనవరి 10, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ గోధుమగడ్డ ప్రాంతంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త కోట రజిని, సతీష్ కుమార్ దంపతులు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో పుష్పాలంకరణను చేసి, అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, పరమేశ్వరునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అయ్యప్ప స్వాములకు, భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కోట దంపతులే స్వయంగా 500 మందికి పైగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింతగా చేపడతామని చెప్పారు. అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి, పరమేశ్వరుని ఆశీస్సులతో సమస్త ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి రవికుమార్, చిట్టిమల్ల మహేందర్, వెంకటేశం, సందీప్ రావు, రాములు, సాయి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవాబు పేటలో ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు..

**– ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలి...**

**– ప్రైస్ డోనర్స్ ఇనగాల శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి...**



**చిగురుమామిడి జనవరి 10(ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రాష్ట్రస్థాయిలో రాణించాలని ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అపోలో టైర్స్ డీలర్ శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డిలు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా శు క్రవారం నుండి ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని చెప్పారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతూ, ఆన్లైన్ గేమ్ లు ఆడుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు. క్రికెట్ పోటీలను భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్,ఆర్గనైజర్లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బత్తిని సురేందర్ గౌడ్, బోయిని వేణుగోపాల్, బోయిని శ్రీనివాస్, బోయిని సాగర్, ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్, గొట్టే రఘుబాబు, బొల్లి శ్రీకాంత్, దాతలు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, గూళ్ల రాజు, బోయిని వంశీకృష్ణ,మహమ్మద్ షాబుద్దీన్, మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, నాయకులు ఠాగూర్ నరేందర్ సింగ్, మాడ శ్రీనివాస్,దిలీప్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# వైభోపేతంగా అపర అయోధ్య రామయ్య వైకుంఠ ద్వార దర్శనం

**– జై శ్రీరామ్ నామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**



**ఇల్లందకుంట,జనవరి10,ప్రజాజ్యోతి :**

ఇల్లందకుంట మండల కేంద్రంలో వైకుంఠ ఏకాదశి కి ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ సీతారామచంద్రస్వామి భక్తులకు దర్శన కార్యక్రమం వైభోపేతంగా ఘనంగా నిర్వహించారు. అపర అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి ని ఉదయం కాలంలో పుష్పల తో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధర్ ఆచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు క్యూ లైన్ లో నిల్చుని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. భక్తుల జై శ్రీరామ్ జై శ్రీరామ్ నామ స్మరణతో ఆలయం మార్మోగింది.. భక్తుల దర్శనం అనంతరం గరుడ వాహనంపై శ్రీ సీతారాములను మాడవీధుల గుండా ఊరేగిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్యూ లైన్ లో అప్రమత్తం చేయుటలో ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది భక్తులకు భద్రత కల్పించారు..

# మిలీనియం స్కూల్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**జమ్మికుంట, జనవరి10,ప్రజాజ్యోతి :** జమ్మికుంట పట్టణంలోని మిలీనియం స్కూల్స్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన రంగోలీ పోటీలు, తోటిల ఆటలు, సంక్రాంతి వంటకాల ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, పండుగ శోభను మరింతగా పెంచారు.. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఎంతో కీలకంగా ఉంటాయి. పిల్లలకు మన పూర్వజుల విలువలను పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం" అన్నారు. ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, సంస్కృతీ పరమైన ఈ విధమైన వేడుకలు విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధిని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్ లావణ్య, మహేశ్వరి, శారదా, మిన్హాజ్, కిరణ్, సతీష్, శివకుమార్, అజర్, దివ్య, శ్రీలత, స్వప్న, మానస, రవళి పాల్గొన్నారు.

# గోవింద నామ స్మరణతో మారు మ్రోగినసుందరగిరి దేవాలయం

**– అంగరంగవైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు**

**– పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**





**చిగురుమామిడి,జనవరి 10:, (ప్రజా జ్యోతి) :** మండలములోని సుందరగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్నే పురస్కరించుకొని వైకుంఠ ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చక నిర్వహకులు శేషం నరసింహచార్యులు, సుధీర్ కుమార్ ఆచారి నవీన్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకు స్వామివారిని సుప్రభాత సేవ తో మేల్కొలుపు పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస ప్రత్యేక పూజల్లో భాగంగా తిరుప్పావై పాశుర పఠనం గావించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహమూర్తులను మంటపములో ఉంచి ఉత్తరద్వారాన్ని తీర్చిద్దగా, ఆ ద్వారము గుండా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గత ఆరు మాసముల నుండి యోగ నిద్రలో ఉన్న విష్ణుమూర్తి నిద్ర నుండి మేల్కొని తన ద్వారం గుండా వచ్చే భక్తులను చూసి అనుగ్రహిస్తారన్న పురాణ గాథల నేపథ్యంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిదర్శించుకొని తరించారు. అలాగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉదయము నుండే స్వామివారి ఆలయమునకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తితో ప్రపత్తులతో స్వామివారి పూజా కార్యక్రమాల్ని భక్తులు నిర్వహించుకున్నారు. పెద్ద సంఖ్య లో భక్తులు ఆలయంలో తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న వారిలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎస్సై బండి రాజేష్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో రాజకుమార్ రేబెల్లి శ్రీనివాస స్వామి దంపతులు ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత,ఆలయ మాజీ చైర్మన్ గందే సంపత్, మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, వివిధ పార్టీల నాయకులు సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్,కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్, బుల్లిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్ పాల్గొన్నారు. కాగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఈవో రాజకుమార్, జూనియర్ అసిస్టెంట్ పాటు బూట్ల కవిత, ఆలయ అర్చకులు శేషం నరసింహచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

# మండల స్థాయి ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు...

**– నియోజకవర్గ స్థాయిలో సత్తా చాటాలన్న మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి..**



**చిగురుమామిడి జనవరి 10(ప్రజా జ్యోతి) :**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అందమైన రంగవల్లులను ఎంతో ఉత్సాహంగా వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామస్థాయి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన దాదాపు 50మంది మహిళలు మండల స్థాయి పోటీల్లో పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముగ్గుల్లో వేసి ఆకట్టుకున్నారు. మహిళలు వేసిన ముగ్గులతో సంక్రాంతి పండుగ ఉట్టి పడింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులను తిలకించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్,మండల పరిషత్ సూపరిటెంట్ కాజా మోహినుద్దీన్,ఏపీఎం మట్టేల సంపత్,మండల సమైక్య అధ్యక్షురాలు కోల హరిని,కాంగ్రెస్ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, పూదరి వేణుగోపాల్ గౌడ్,పోటు మల్లారెడ్డి,సీసీలు వివిధ గ్రామాల వివోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ లో సంక్రాంతి సంబరాలు



**చొప్పదండి ,జనవరి 10 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలు ముగ్గులు వేసి ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల కొరకు ప్రత్యేక రైలు భోగి ఏర్పాటు..

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ధన్యవాదాలు

### అయ్యప్ప స్వాములు...



**జమ్మికుంట, జనవరి10,ప్రజాజ్యోతి :** జమ్మికుంట పట్టణం నుండి శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రైల్వే అధికారులతో ప్రత్యేక చొరవ తీసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి భోగిని జమ్మికుంట నుండి ఏర్పాటు చేసి దానిని వరంగల్ లో అటాచ్ చేసే విధంగా మాట్లాడి ఒప్పించి అయ్యప్ప స్వాముల కోరికను మన్నించి వారికోసం భోగిని ఏర్పాటు చేయడం పట్ల గురుస్వాములు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్రను నిర్వహించారు.

## యశోద ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### విజయవంతంగా 10సంవత్సరాలు పూర్తి చేసుకున్న కరీంనగర్ యశోద హాస్పిటల్





**కరీంనగర్ టౌన్, జనవరి 10, ప్రజాజ్యోతి :** కరీంనగర్ యశోద హాస్పిటల్ 10సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైందని యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ఈ మెగా శిబిరంలో ఉచిత కన్సల్టేషన్, బీపీ చెక్ అప్ షుగర్ టెస్టు, ఈసీజీ, 2డి ఎకో ఉచిత పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 350మంది పేషంట్స్ ఉచిత సేవలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ మోహన కృష్ణ, మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ హరీష్ కంచర్ల, ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్ రెడ్డి, కార్డియాలజిస్టు డాక్టర్ శ్రావన్, నర్సింగ్ సిబ్బంది, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికే శుక్రవారం సభ

### – ఎంపీడీవో జిల్లేపల్లి పుల్లయ్య – మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాసు

**ఇల్లందకుంట,జనవరి10,ప్రజాజ్యోతి :** మహిళల సమస్యల పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు శుక్రవారం సభ ను శ్రీకారం చుట్టినట్టు ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండలం సిరిసేడు అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జిల్లేపల్లి పుల్లయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగే శుక్రవారం సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు. మహిళలు భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణులు మొదటి వంద రోజులు పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ మహిళలు సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని, గర్భిణులు తప్పని సరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళ కింద 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని, మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే 40 వేలు ఖర్చువతుందని తెలిపారు. బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు వివరించారు. ఆరు నెలలకోసారి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన,



అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిల్లేపల్లి పుల్లయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీ దాస్, సిరిసేడు కార్యదర్శి శ్రీనివాస్, ఐ సి డి యస్ సూపర్వైజర్,ఏ ఎన్ యం రజిత ,అంగన్ వాడి టీచర్లు రాజమని,సరిత, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు..

## దేవస్థాన ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

### – మండల గౌరవ అధ్యక్షుడు మురహరి రాజు



**ఇల్లందకుంట, జనవరి10,ప్రజాజ్యోతి :**ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర ఆయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నూతన రేనివేషన్ కమిటీ ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని ఇల్లందకుంట మండల గౌరవ అధ్యక్షుడు మురహరి రాజు కోరారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణ కులస్థులను చిన్న చూపు చూసి ఏలాంటి నామినేటెడ్ పోస్టులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లోనైనా నాయి బ్రాహ్మణుల కులస్తులకు నామినేట్ పోస్టులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని కోరారు..అపర ఆయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నూతన రేనివేషన్ కమిటీ ధర్మకర్తలలో నాయి బ్రాహ్మణులకు ఇల్లందకుంట మండలం నుండి అవకాశం కల్పించాలని కోరారు.. ఇదే విషయమై మండల నాయి బ్రాహ్మణ కులస్తులకు ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్తల లో తప్పక స్థానం కల్పించాలని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ని కోరేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయగిరి మహేష్, ప్రధాన కార్యదర్శి జంపాల హరీష్,కొత్వాల తిరుపతి, మురహరి అనిల్, భాస్కర్, రమేష్, అర్జున్, నరేందర్, రాజయ్య, ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ గడువు తేదీ మార్చి31

### రామగుండం కమిషనర్ అరుణ శ్రీ

**గోదావరిఖని , జనవరి 10(ప్రజాజ్యోతి):**

లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి31 ఆఖరి గడువుగా నిర్ణయించినట్లు రామగుండం కమిషనర్, పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 2020 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసుం,అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి స్థలాలను క్రమబద్దీకరించుకోవాలని కోరారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రది%శీ%చి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుందని,గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రామగుండం, పెద్దపల్లి,సుల్తానాబాద్,మంథని మునిసిపాలిటీలలో ఇప్పటికే ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వె%శీ%టనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ పోలీసు వారి సంక్రాంతి శుభాకాంక్షలు

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 10, ప్రజా జ్యోతి :** సంక్రాంతి పండుగ సందర్భంగా తమ పిల్లలు ఉన్నత చదువు కొరకు ఇతర పట్టణాలలో ఉంటున్న పిల్లలు సంక్రాంతి పండుగ గురించి సెలవుల్లో ఇంటికి రాగా వారిని ఆప్యాయంగా స్వాగతించి కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని, పిల్లలకు లైసెన్సు లేకుండా తమ తల్లిదండ్రులు బైకులు ఇవ్వకూడదని ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులలో విషాదం కలుగుతుందని, కావున పిల్లలకు బైకులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చైనా మాంజాను ఉపయోగించకుండా తమ పిల్లలకు తగు సూచనలు ఇవ్వాలని, కిరాణం షాపులలో చైనా మాంజాను అమ్మడం నిషేధం ఒకవేళ ఎవరైనా అమ్మిన యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## గీతా విద్యాలయం ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ప్రజా జ్యోతి :జగిత్యాల, జనవరి 10 :** గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల వాణినగర్ జగిత్యాల పాఠశాల విద్యార్థినులకు ప్రాంగణంలో ముగ్గులపోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది,, సుమారు 100 మంది బాలికలు పాల్గొని ఆకర్షనీయమైన ముగ్గులు వేసి ప్రైమరీ, హైస్కూల్ లెవెల్ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు, అనంతరం భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది,,మన సంస్కృతి సాంప్రదాయాలను నైతిక విలువలను బాలబాలికలకు నేర్పించడంలో మన గీతావిద్యాలయం పెట్టింది పేరని మరొకసారి గుర్తు చేశారు,, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పేరెంట్స్, ఆచార్యులు, మాతాజీలు పాల్గొని కార్యక్రమాలని విజయవంతం చేశారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన దివ్యాంగుడు



**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన కాసారపు నర్సవ్వ అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని పేషెంట్ బంధువులు తెలుపగా, మదర్ లవ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, దివ్యాంగుడు లంకదాసరి దేవదాసు మెట్పల్లి బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లంకదాసరి దేవదాసు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం అవసరం అని తెలిపితే ఎలాంటి అపోహలు చెందకుండా ప్రాణాపాయ సమయంలో ఉన్న వారికి రక్తం అందించడంలో ముందుండాలని అన్నారు. రక్తదానం చేసిన లంకదాసరి దేవదాసును పేషెంట్ కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

# పేకాట స్థావరం పై దాడి పలువురు అరెస్ట్

**– అటవీ ప్రాంతంలో ఆటలాడుతున్న వివిధ గ్రామాలకు చెందిన ఆటగాళ్లు**

**– సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం: సీఐ నిరంజన్ రెడ్డి**





**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 10, ప్రజా జ్యోతి:** మెట్ పల్లి మండలంలోని కోనరావుపేట గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో గల పేకాట స్థావరం పై దాడి జరిపినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు. సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం కొనరావుపేట గ్రామ అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా పేకాట స్థావరం ఏర్పరచుకొని కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పట్టణ పోలీసు యంత్రాంగం సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ రెండు బృందాలుగా ఏర్పడి పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని చుట్టుముట్టి 13 మంది వ్యక్తులను పట్టుకున్నారు. కిషోర్, శ్రీనివాస్ కథలపూరు మండలానికి చెందిన వ్యక్తులు గత కొంతకాలంగా ఇతర ప్రాంతాల నుండి పేకాట ఆడే వారిని పిలిపించుకుని వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని ఆడిపించేవాడని పోలీసుల ముందు ఒప్పుకున్నాడని చెప్పినారు . మిగిలిన 11 మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుండి 65 వేల500 నగదు రూపాయలు, 9 బైకులు, 11 మొబైల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న వాటిని కోర్టులో హాజరుపరచబడునని పోలీసులు తెలిపినారు. పట్టుబడిన వ్యక్తులు ముష్కర కిషోర్, తోడేటి చంద్రశేఖర్, కోరుట్ల కల్లెడ లక్ష్మీ నరసయ్య, మోహన్ రావు పేట్, సంతోష్, కథలాపూర్ పెద్ద బోయిని శ్రీనివాస్, కోరుట్ల కందరి నరేష్ రెడ్డి, సిరికొండ ఎండి రఫీద్దీన్, కోరుట్ల గోపిడి కృష్ణారెడ్డి, దూలూరు ఆర్య తిరుపతి, లుత్తునూరు మార వెంకట్రెడ్డి, సంఘం కనుమల లింగమూర్తి, సుగుణాకర్ రావు జగిత్యాల, చంద్రశేఖర్ రెడ్డి, రాయికల్ గ్రామాలకు చెందిన వారు గా గుర్తించినారు. ఆటగాళ్లను ముష్కరి కిషోర్, పెద్ద బోయిన శ్రీనివాస్ ఆర్గనైజింగ్ చేసి ఫోన్ల ద్వారా వీరిని పిలిపించి పేకాట ఆడిపించుచున్నారని దర్యాప్తులో తెలిసినదని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## 'ఏఆర్ బ్యాటరీస్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రఫీ






**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ బ్యాటరీస్ షాపు ప్రారంభోత్సవంలో శుక్రవారం కోరుట్ల మజ్లిస్ అధ్యక్షుడు ముహమ్మద్ రఫీ పాల్గొన్నారు. దుకాణదారులు హసీబుద్దీన్, షరీఫుద్దీన్ లకు జగిత్యాల మజ్లిస్ కౌన్సిలర్ మహమ్మద్ రజీయుద్దీన్, కోరుట్ల మజ్లిస్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మజ్లిస్ సెక్రటరీ అబ్దుల్ వాజిద్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం, సల్మాన్, సమీర్, నిజాం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ హాజరైన హసీబుద్దీన్, షరీఫుద్దీన్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## అలరించిన 'సరస్వతీ శిశు మందిర్' ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు, కమిటీ సభ్యులు భోగి మంటలు వేసి, పాలు పొంగించి సంక్రాంతి పండుగను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆటపాటలతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. హైస్కూల్ విద్యార్థినులు ముగ్గులతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. సంక్రాంతి కుటుంబ సభ్యులతో మూడు రోజుల పాటు జరుపుకునే గొప్ప పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, అధ్యాపకులు, మాతాజీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



## 'సాయి జీనియస్' హై స్కూల్లో ముందస్తు సంక్రాతి వేడుకలు






**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కోరుట్ల పట్టణంలోని 'సాయి జీనియస్' హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగ అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో సంక్రాంతి పండగ జరుపుకుంటామని తెలిపారు. సంక్రాంతికి ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బెమ్మలతో వాకిళ్ళు అలంకరించి హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరించుకొంటుందని అన్నారు. విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి, భోగి మంటలతో పాఠశాలలో సంక్రాంతి శోభను నింపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చౌకి సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగాఈరోజు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావ్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ కొత్త సురేష్ వాసం అజయ్ మచ్చ కవిత ఎతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



**కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి):** వ్యక్తి అదృశ్యంపై శుక్రవారం కొడిమ్యాల పోలీస్ ఠాణాలో కేసు నమోదైనట్లు ఎస్సై సందీప్ తెలిపారు. బొల్లెంచెరువు గ్రామానికి చెందిన చెల్ల నర్సయ్య ఇంట్లో గొడవ కారణంగా గురువారం తన వాహనంపై ఇంటినుండి వెల్లిన నర్సయ్య ఇప్పటి వరకు తిరిగి రాలేదు. దీనిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సంక్రాంతి ముందస్తు సంబరాలు






**కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి):** ముందస్తు సంక్రాంతి సంబరాలు మండలంలోని విజ్ డమ్,విద్యాభారతి పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన వివిధ రకాల పిండి వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయం ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ప్రజా జ్యోతి :జగిత్యాల, జనవరి 10:** గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల వాణినగర్ జగిత్యాల పాఠశాల విద్యార్థినులకు ప్రాంగణంలో ముగ్గులపోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది,, సుమారు 100 మంది బాలికలు పాల్గొని ఆకర్షనీయమైన ముగ్గులు వేసి ప్రైమరీ

## గ్రామీణ మండలం తక్కలపల్లి అనంతరం మధ్య ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**– రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతి**





**ప్రజా జ్యోతి జగిత్యాల జనవరి 10:** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కు చెందిన అరవింద్, బత్తుల సాయి తక్కల్లపల్లి, అనంతరం మధ్యలో అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఘటన స్థలానికి ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రఘు చందర్ రూరల్ పోలీసులు చేరుకొని ఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాలి అన్నారు.

# పంట పొలాలు నీళ్లు అందించి రైతులను ఆదుకోండి

## – వరి నాట్లు చివర దశకు నీళ్ళు అందుక ఆందోళన రైతులు
## – కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం – మాజీ మంత్రి కొప్పుల

**ధర్మపురి (జనవరి 10)ప్రజా జ్యోతి :** యాసంగి సీజన్ ప్రారంభమైది ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతల్లోని రైతులు వరి నాట్లు చివర దశకు చేరుకున్న తరుణంలో గోదావరిలో నీరు లేక వరి ఎండిపోయే పరిస్థితి ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి రైతులు విన్నవించారు. ఈ సందర్భంగా శుక్రవారం ధర్మపురి నియోజకవర్గం గోదావరి పరివాహక ప్రాంతం దమ్మున్న పేట లోని గోదావరిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిలో నీళ్ళు లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరిలో నీళ్ళు లేక ఎడారి లాగా కనిపిస్తుందని, గతంలో నిండు కుండలా ఉన్న గోదావరి ప్రస్తుతం ఒక్క చుక్క నీళ్ళు లేని పరిస్థితి. కొమ్ము నూరు మంగెల బోర్నపల్లి నుంచి ధర్మపురి వరకు గోదావరి పరివాహక ప్రాంతం అంతా కూడా 18 నుంచి 20 లిఫ్ట్ లు నడుస్తున్నాయని, ఒక్కో లిఫ్ట్ కింద 2 వేల నుండి 3 వేల ఆయకట్టుకు ఉన్నది, అవి కాకుండా రైతులు స్వతహాగా పంపు సెట్లు పెట్టుకున్న రైతు వేల సంఖ్యలో ఉన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో 50 వేల ఎకరాల భూమిని రైతులు సాగు చేస్తున్నారు. ఇప్పటికే రైతులు నాట్లు వేసుకున్నారు, వాటిని నీళ్ళ తడి అందకా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు ఇస్తారా ఇవ్వరా అని ఆందోళనగా ఉన్నారు. గోదావరి పరివాహక ప్రాంత రైతులు పత్రికల ద్వారా వారి ఆవేదనను వ్యక్తం చేశారు. నీళ్ళు చేస్తారనే గ్యారెంటీ లేదు, అలాంటి పక్షంలో 50 వేల ఎకరాల పంట పొలాలు ఎండిపోతాయని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కడెం ప్రాజెక్టు లో 80 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. వాటిని వరద కాలువలకు నింపుతున్నారు కదా మరి గోదావరి నదిలో ఎందుకు నీళ్ళు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కడెం ప్రాజెక్టు ద్వారా గోదావరి లోనికి నీళ్ళు వదిలితేనే 50 వేల ఎకరాల ఆయకట్టుకు ఎండిపోకుండా ఉంటుందన్నారు. ఇక్కడ ఉన్న పరిస్థితులను గుర్తించి రైతులను ఆదుకోవాలనే భాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, గోదావరి నది, చెరువు కుంటలు, వాగులు, చెక్ డ్యాములు నిండుకుండల్లా ఉంచి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసింది. నేను ధర్మపురి ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించి నప్పటి నుండి దాదాపు 15 సంవత్సరాల్లో ఎప్పుడూ అవసరం వచ్చిన కడెం ప్రాజెక్టు నుంచి గోదావరి లోనికి నీటిని విడుదల చేయించానని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నీళ్ళు ఇస్తారని రైతులు నాట్లు వేసుకున్నారని, కావున ప్రభుత్వం స్పందించి రైతులకు గోదావరి జలాల ద్వారా సాగుకు నీరు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. అనంతరం ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతాల్లోని రైతుల సాగునీటి కష్టాల గురించి సంబంధిత మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడి ధర్మపురి రైతుల కష్టాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు రివ్యూ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సౌళ్ల భీమన్న, పెద్ద ఎత్తున రైతులు పాల్గొనడం జరిగింది.





## వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోపురాతన కాలంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగాఈరోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు కృష్ణారావుతోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతమ్ రాజం దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రాజేష్ విట్టల రవీందర్ రెడ్డి గంగాధర్ చిట్టిబాబు నరసయ్య తదితరులు ఉన్నారు

## ఎదురెదురుగా లారీ కారు డీ.. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి గాయాలు






**కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి):** ఎదురెదురుగా లారీ–కారు ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం మండలం దొంగలమర్రి చెక్ పోస్ట్ వద్ద ఎదురెదురుగా లారీ కారు ఢీకొట్టిన ఘటనలో గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల గిరిధర్ రెడ్డి, భార్య శృతి, కూతురు రితన్య కి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారు–లారీ రోడ్డుపై ఉండడంతో కరీంనగర్–జగిత్యాల రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై సందీప్ సిబ్బందితో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి నరసింహ స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



**ధర్మపురి (జనవరి 10)ప్రజా జ్యోతి :** పవిత్ర ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం రోజు కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ బొల్లే శ్రీనివాస్,కస్తూరి శ్రీనివాస్,సాయిని శ్రీనివాస్, పోడేటి రవి, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గడిచిన 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసిన మీరు మాట్లాడితే ఎలా?

### – మిలర్లతో కుమ్మక్కై వడ్లకొనుగోలు కేంద్రాలలో వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది బి ఆర్ ఎస్ హయంలోని పాలకులు కదా?
### – రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేవా?
### –మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల దినేష్



**ధర్మపురి (జనవరి 10)ప్రజా జ్యోతి :** ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు సంగన బట్ల దినేష్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసిన మీరు మాట్లాడితే ఎలా? మిలర్లతో కుమ్మక్కై వడ్లకొనుగోలు కేంద్రాలలో వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది బి ఆర్ ఎస్ హయంలోని పాలకులు కదా? రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేవా? రైతుల పక్షపాతి మా నాయకుడు కాబట్టే 3సార్లు తాగునీటి పారుదల శాఖ మంత్రి ని కలిశారు అన్నారు. రైతులకు నీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులకు నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి విప్ లక్ష్మణ్ కుమార్ కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికలు విజయమే లక్ష్యంగా పనిచేస్తాము : బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు



**ధర్మపురి (జనవరి 10)ప్రజా జ్యోతి :** బిజెపి నూతనంగా ఎన్నుకోబడిన ధర్మపురి పట్టణ మండల అధ్యక్షులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి ని కర్నే అక్క పెళ్లి కళ్యాణ మండపంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికలు విజయమే లక్ష్యంగా పనిచేస్తామని వారిరువురు అన్నారు. తమ ఎన్నిక కు సహకరించిన ధర్మపురి పట్టణ, మండల,జిల్లా రాష్ట్ర నాయకులకు పేరుపేరునా బిజెపి ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్,ధర్మపురి మండలాధ్యక్షుడు కుమ్మరి తిరుపతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ధర్మపురి రిటర్నింగ్ ఆఫీసర్ ఆకుల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్, తిరుమందాసు సత్యనారాయణ,మండలోజి సూరజ్,దివిట్టి శ్రీధర్,సంఘీ మాధవ్,గద్దం శంకర్,వేముల వీరేశం దామెర ప్రభాకర్, ఒగేటి అంజన్న,ధర్మపురి బూత్ అధ్యక్షులు మండల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కీ. శే. చంద్రగిరి కమల పేరిట పలు సేవా కార్యక్రమాలు



**కోరుట్ల జనవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కోరుట్ల పట్టణం బాల్రీ చౌక్ కు చెందిన చంద్రగిరి జగ్గయ్య భార్య చంద్రగిరి కమల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. భౌతికంగా మరణించినప్పటికీ, ఆమె ఇతరుల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉండాలన్న సదుద్దేశంతో ఆమె భర్త శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టాడు. సాతారం వృద్ధాశ్రమంలో న్యూ లైఫ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రమేష్ చేతుల మీదుగా మందులు, చీరలు, పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.